వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 10 డిసెంబర్ 2022


## నాడు-నేడు పనుల్లో జిల్లాకు నాలుగవ స్థానం : డీఈఓ



**పీలేరు, డిసెంబరు 9 ప్రభాతవార్తః**

రెండవ విడత నాడు-నేడు పనుల్లో అన్నమయ్య జిల్లా నాలుగవ స్థానంలో ఉందని జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి తెలిపారు. పీలేరు ఎమ్మార్సీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు విడతల్లో జిల్లాలోని 1845 పాఠశాలలకు రూ.53.40 కోట్లు విలువజేసే 1736 పనులు మంజూరైయ్యాయన్నారు. ఈపనులన్నీ వివిధ దశల్లో ఉన్నాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీల సంయుక్త భాగస్వామ్యంలో వాటిని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపల పూర్తి చేశామన్నారు. నాడు-నేడు పనుల అమలులో మన జిల్లా కంటే కడప , చిత్తూరు జిల్లాలు ముందంజలో ఉన్నాయన్నారు. ఈఏడాది జిల్లా వ్యాప్తంగా సుమారు 48 వేల మంది పిల్లలు పదవతరగతి పరీక్షలు రాయనున్నారని తెలిపారు. గత ఏడాది పది ఫలితాల్లో 62.3 శాతం ఉత్తీర్ణత సాధించామని ఈఏడాది 75 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అనంతరం పీలేరు మండలంలో జరుగుతున్న పనుల గురించి ఎంఈఓ బాలాజీ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సీఆర్పీలు మురళీధర్ రాజు, మాధవి, అశోక్ పాల్గొన్నారు.

## మంచి ప్రజా పరిపాలన కోసం టీడీపీ పోరాటం



**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

వైసీపీ అరాచక పరిపాలనకు బుద్ధి చెప్పి మంచి ప్రజా పరిపాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పందిళ్లపల్లె, తప్పెపల్లి, డి.రామాపురం గ్రామాల్లో ఆయన పర్యటించి వైసీపీ అక్రమాలపై ప్రజలకు వివరించారు. ఇదేం కర్మ కార్యక్రమం ప్రతి గ్రామంలోనూ తెదేపా కార్యకర్త చేయాలని పిలుపునిచ్చారు. ఈ అరాచక పరిపాలన మూడున్నర సంవత్సరాల పాటు ప్రజలను ఎంతో ఇబ్బందులు పెడుతుందని ఆయన అన్నారు. బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తూ తన వర్గాల వారికి అన్ని పదవులు అప్పజెప్పుతూ పేరుకు బీసీలకు న్యాయం చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశవులు, ఎంపీటీసీ కుమారుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూముల స్వచ్ఛీకరణ పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ



**కడప, డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

రెవెన్యూ భూముల స్వచ్ఛీకరణలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే పనులను పకడ్బందీగా, శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కడప కాలెక్టరేట్ సభాభావనంలో వైఎస్సార్ జగనన్న శాశ్విత భూ హక్కు, భూ రక్ష" పథకంలో భాగంగా చేపడుతున్న రీసర్వే అమలుతీరు, పురోగతిపై.. ఆర్డీఓలు, సంబందిత అధికారులతో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ.. ఆర్డీఓలు, క్రింది స్థాయి అధికారుల వరకు సర్వే నియమాలు, టీమ్ వరకు స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. "దున్నేవాడిదే భూమి" అన్న సామేత ప్రకారం.. పొలాన్ని దున్నే వాడికే భూమిపై సర్వ హక్కులు కల్పించాలని ప్రభుత్వం యోచించి.. నిజమైన అనుభవ దారులకే పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆర్.ఓ.ఆర్., సర్వే, బౌండరీ చట్టానికి లోబడి అనుభవ దారులకు భూ హక్కులు, వారి భూములకు కూడా పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. అందులో భాగంగా రెవెన్యూ, సర్వే అధికారులు, సంబందిత అధికారులు.. సమన్వయంతో, టీమ్ వర్క్‌తో ముందుజు సాగాలన్నారు. రీసర్వేపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా.. భూమి హక్కుదారులకు సర్వహక్కులు అందేలా.. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా రీసర్వేపై ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న రీసర్వేలు ఎంతో ఉపయోగకరం అన్నారు. భూముల సర్వే కోసం స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అందులో ఎలాంటి తాత్సారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూమి మీద ఉన్న వాస్తవాలకు అద్దం పట్టేలా భూ రికార్డులను తీర్చిదిద్దాలన్నారు. "జగనన్న శాశ్విత భూ హక్కు - భూ రక్ష" పథకంలో భాగంగా.. అన్ని గ్రామాల్లో భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీసర్వే పనులను వేగవంతంవగా పూర్తి చేయాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూ సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అప్ డేట్ చేసిన రికార్డులను అనుసరించి భూ సర్వే పనులను చేపట్టాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా సంబంధిత ఆర్‌డిఓలకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ జిల్లా డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు ధర్మాచంద్రారెడ్డి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ల్యాండ్ సర్వే శాఖ ఎడి ఏ. కనక ప్రసాద్ రావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి - ఆకస్మికంగా వార్డు సచివాలయం తనిఖీ చేసిన కలెక్టర్ గిరీషా పిఎస్**



ఎగువ అబ్బవరం వార్డు సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ గిరీషా పిఎస్, నగరవనం నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**రాయచోటి.డిసెంబర్ 09 ప్రభాతవార్త**

సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం రాయచోటి మున్సిపాలిటీలోని ఎగువ అబ్బవరం వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు, ఎంతమంది రక్తహీనతతో బాధపడుతున్నారు, రక్తహీనతతో బాధపడే వారందరికి ఐరన్ టాబ్లెట్‌లు, పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబందిత ఏఎన్ఎంకు సూచించారు. బాలింతలు, గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన బోజనం తీసుకునేలా మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలును వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరుపట్టిక, ఉద్యోగలు మూమెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, రైతు భరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబందించి అర్హులు, అనర్హులుజాబితా, తదితర రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాంబాబు, తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి, ఎంపిడివో మల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నగరవనం నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

అన్నమయ్య నూతన జిల్లాలో నిర్మించే నగరవనం నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శుక్రవారం మద్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భండా కలెక్టర్ మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని చెర్లోపల్లి విలేజ్ నందు సుమారు 76 ఎకరాలలో నగరవనం నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపించే చెట్లు విరివిగా ఉన్నాయన్నారు. నగరవనానికి ముందు వైపున కంచాలమ్మగండి ఈ గండిలో పుష్కలంగా నీరు ఉండటంతో ఈ ప్రాంతం మరింతగా పచ్చదనాన్ని సంతరించుకుందన్నారు. నగరవనానికి ముందున్న కంచాలమ్మ గండి చూపరులును ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ కంచాలమ్మగండి చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాంబాబు,తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి, ఎంపిడివో మల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించిన జేసీ, ఆర్డీవో, తహసీల్దార్లు



**కమలాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

కమలాపురం పట్టణంలో పాపాగ్ని నదిపై నిర్మించబోతున్న హైలెవెల్ బ్రిడ్జీ, పట్టణంలో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పనులకు శంకు స్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు సీఎం జగన్ రానుండడంతో కమలాపురంలో భారీ బహిరంగ సభ కోసం స్థానిక సీఎస్ఐ చర్చీ మైదానంలో ఉన్న సుమారు 20 ఎకరాల స్థలాన్ని శుక్రవారం జేసీ సాయికాంత్‌వర్మ పరిశీలించారు. ఈ క్రమంలో వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్, సీఎం కాన్వాయ్ వచ్చు, వెళ్లే మార్గాలు, ప్రజలు వచ్చే వెళ్లే మార్గాలను అన్వేషించారు. సుమారు 50వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలనే లక్ష్యంతో విశాలమైన ప్రాంగణం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, తహసీల్దార్ అమరేశ్వరి, వైసీపీ మండల అధ్యక్షుడు ఉత్తమారెడ్డి, డీసీసీబీ వైస్‌ఛైర్మన్ సుబ్బారెడ్డి, రాష్ట్ర హార్టికల్చరల్ అడ్వైజర్ ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్లు సాదిక్, శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కమిషన్ మెంబర్ హిదయత్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పుల్లారెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రాజుపాలెం జగన్‌లు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి



**జమ్మలమడుగు, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

రాబోయే 2024 ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమలోని కడప జిల్లా పరిశ్రమల స్థాపన ముగ్గురు ముఖ్యమంత్రులు శంకు స్థాపన చేశారు. అయితే సీఎం కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి శంకు స్థాపన చేసి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే రాయలసీమ ప్రాంతం ఉపాధి కల్పిస్తుందని ఉద్దేశంతో పరిశ్రమను ఏర్పాటు చేశారన్నారు. ఆయన మృతి చెందడంతో పరిశ్రమను వదిలిన గాలి జనార్ధన్ రెడ్డి ఉన్న సామగ్రిని తీసుకెళ్లారన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించకపోవడం అన్యాయమని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినవారవుతారన్నారు. భవిష్యత్తులో తెదేపా అధికారంలోకి వస్తుందని అధికారంలోకి రాగానే ఉక్కు పరిశ్రమ పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కడప పార్లమెంటరీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, టీడీపీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం సచివాలయ సిబ్బంది పాటు పడాలి

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



గ్రామ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ధ్వజారెడ్డి, తోట సాయిలు

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతిల అభివృద్ధి కోసం సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాటు పడాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గ్రామ అభివృద్ధిపై సంబంధిత సచివాలయం సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిల కార్యాచరణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికలోటు ఎంతో ఉన్నా అభివృద్ధిపై రాజీలేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న లోటుపాట్లపై సంబంధిత ప్రజాప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు, రోడ్లు, తదితర వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నదని, దీనిపై గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎంపిటిసిలు, సర్పంచ్‌లు చొరవ చూపి వారి వారి పంచాయతిలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ ంతో ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం రైల్వేకోడూరు మండలంలో ప్రతిఒక్క పంచాయతిని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాలను జనవరి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని లేదా క్రిస్మస్‌ను పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాలకు మౌళిక వసతులు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతిఒక్క ప్రజాప్రతినిధి వారి వారి గ్రామ పంచాయతిలకు సంబంధించిన మౌళిక వసతులను తెలియజేయాలని అన్నారు. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతిఒక్క పంచాయతిని విజయవంతంగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిడిఓ నాగార్జున, తహశిల్దారు రామ్మోహన్, పరిపాలన అధికారి కృష్ణమోహన్, జిల్లా కోఆప్షన్ మెంబర్ అన్వర్‌బాషా, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, శ్రీరామ్‌వినోద్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సబందంమే యువకుడి ప్రాణం తీసింది

### యువకుడిని కత్తితో పొడిచి చంపిన మహిళ



కత్తి పోటుతో మృతి చెందిన చిన్న దస్తగిరి చిన్నదస్తగిరి (ఫైల్‌ఫోటో)

**రాజుపాళెం, డిసెంబరు 09, ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం మిద్దె చిన్న దస్తగిరి (28) అనే యువకుడిని వరుసకు అత్త అయిన పర్లపాడు నరసమ్మ అనే మహిళ కత్తితో పొడిచి చంపినది. ఈ విషయమై యస్ఐ రాజగోపాల్ కేసునమోదు చేయగా,సిఐ మధుసూధన్‌గౌడు సంఘటనాస్థలంను పరిశీలించి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు మృతుడు దస్తగిరికి మద్దాయి నరసమ్మకు అక్రమ సంబంధం ఉన్నట్లు ,దస్తగిరి పెళ్ళి సంబంధాలు చూస్తుంటే నరసమ్మ విభేదిస్తూ అప్పుడప్పుడు ఇరువురి మద్యగొడవలకు దారితీసింది. ఈక్రమంలో శుక్రవారం సాయంత్రం జరిగిన గొడవలో మృతుడు దస్తగిరిని నరసమ్మ కత్తితో పొడిచినట్లు ఆసుపత్రికి తరలించే లోపు అక్కడికి అక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ముద్దాయి నరసమ్మ కుమార్తెనను కొన్నేళ్ల క్రితం మృతుడి అన్న పెళ్ళిచేసుకొన్నాడు ఇలావారి మధ్య బంధుత్వం కూడా ఉన్నది.అక్రమం సంబంధాల వలన కొన్నిప్రాణాలు గాలిలో కలిస్తే,బ్రతికింది జైలుపాలు అవుతూ కొందరి జీవితాలు నరకం చూడాల్సి వస్తుందంటే ఇలాంటిదేననిపిస్తోందని పలువురు అంటున్నారు.

## నలుగురు అంతర్‌జిల్లా ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

- 19 దుంగలు, రెండు మోటారు బైక్‌లు స్వాధీనం
- ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు
- విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్



**కడప క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

కడప జిల్లా మరియు చుట్టుపక్కల, ఇతర జిల్లాల్లో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి మొత్తం 19 దుంగలతో పాటు 2 మోటారు బైక్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిమిట్ట సబ్ ఇన్‌స్పెక్టర్ వారి సిబ్బంది మంటపంపల్లె పంచాయతీలోని రామచంరదాపురం వద్ద వాహనాలను నిలిపి స్కూల్ వెనక పక్కకు దాదాపు 500 మీటర్లు నడిచి వెళ్లే సరికి అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దఉంగలతో పొదలలో ఉండి పోలీసులను చూసి ఒక్క సారిగా దాడులకు తెగబడ్డారన్నారు. ఎస్సై, సిబ్బంది దాడి నుంచి తప్పించుకొని పారిపోతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారన్నారు. వీరి వద్ద ఉన్న 19 దుంగలు, 2 బైక్‌లు, 3 సెల్‌ఫోన్లు, 4 పట్టుడు రాళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన ముద్దాయిలలో కోడూరు టౌన్ మరియు మండలం అన్నమయ్య జిల్లాకు చెందిన గుండాల పెంచలయ్య, కలపాటి జాను , పుల్లంపేట మండలం దాసరిపల్లె గ్రామానికి చెందిన పులి లక్ష్మీకర్, రాజంపేట మండలం బలిజపల్లె గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రెడ్డయ్యలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. స్మగ్లర్లను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోసించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## టమోటా పంటతో నష్టపోతున్న రైతులు

### పెట్టుబడులు రాక పరిహారంకోసం ఎదురుచూపు



**గుర్రంకొండ, డిశెంబర్ 9, ప్రభాతవార్త**

పడమటి మండలాలలో రైతులు సాగుచేసిన టమోటా పంటతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ టమోటా పంటను ప్రధాన పంటగా భావించి సాగు చేయడంతో పెట్టుబడులు రాక ప్రభుత్వ పరిహారంకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. 10 సంవత్సరాల క్రితం ఖరీఫ్ పంటను ప్రధాన పంటగా భావించి నష్టపోయిన రైతులు ప్రస్తుతం టమోటా పంటవైపు చూస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఫిబ్రవరి నుండీ జూన్ వరకూ మాత్రమే సాగు చేస్తుండేవారు. అయితే ప్రస్తుతం ఏడాది పొడవునా ఇక్కడి రైతాంగం సాగుచేస్తున్నారు. అయితే 100 మందిలో ముగ్గురు, నలుగురికి మాత్రమే ధరల లాటరీ తగిలితే మిగతా వారంతా పెట్టుబడులు కూడా రాక అప్పల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎకరా టమెటా తోట సాగు చేయాలంటే రూ. లక్షా యాభైవేల నుండీ రూ. రూ. 2 లక్షల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. అయితే కొన్ని సంధర్భాలలో ఓ కోత కూడా కోయకుండానే పొలాలల్లోనే వదిలేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం అయితే గుర్రంకొండ టమోటా మార్కెట్ యార్డులో కిలో రూ.3 లకు పడిపోయింది. దీంతో ఎక్కువ మంది రైతులు కోతకు కోసిన డబ్బులు కూడా రావని కోయకుండా వదిలేస్తున్నారు. దీంతో టమోటా సాగు చేసిన రైతులు నష్టాలు మోత మోయలేకచాలా మంది కూలీలుగా మారుతున్నారు. రైతులకు ప్రభుత్వం తరపున చేయూతనందించాలని రైతులు కోరుతున్నారు.

## పని సమానం... వేతనాలు వ్యత్యాసం

**పలుకుబడులుంటే పెద్ద జీతాలు, కష్టపడే కార్మికులకు కడపుకోత**

**ఇది కార్పొరేషన్ యాజమాన్యం చూపుతున్న కపట ప్రేమ**



ఎం.పి, ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకొంటున్న కార్మికులు, నాయకులు

**రాజంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

పని సమానంగా చేయించుకొంటూ వేతనాలలో వ్యత్యాసం చూపుతూ కష్టపడే కార్మికులు కడుపు కొడుతున్న, ఎపిఎండిసి యాజమాన్యం ఆవలంబిస్తున్న ఏకపక్ష వైఖరి ని వ్యతిరేకిస్తూ, కార్మికులు, కార్మికనాయకులు గత కొద్ది రోజులుగా దీక్షల ద్వారా నిరసనలు మంగంపేట పరిపాలన కార్యాలయం ఎదుట చేపడుతున్నారు. ఈసందర్భంగా వారు కార్పొరేషన్ యాజమాన్యం చేపడుతున్న పక్ష పాతి వైఖరిని వారు దుయ్యబట్టారు. సంస్థలో పనిచేసే వారందరు కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు వారి వారి పరిధిలో నిర్దేశించిన ప్రకారం పని చేస్తున్నా రన్నారు. అయితే యాజమాన్యం పలుకు బడితో వచ్చిన వారికి మాత్రమే పెద్ద స్థాయి లో జీతాళిచ్చి, కాయకష్టం చేసే కార్మికులు కు సమానపనికి సమానవేతనం లేకుండా వారికడుపులు కొడుతున్నారన్నారు. మంగంపేట గనిలో సుమారు 700ల మందికి పైగా అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పని సేస్తుంటే వారిలో 70 మందిని మాత్రమే ఎంచుకొని లక్షలు రూపాయల జీతాలు ఇవ్వడం దారుణమన్నారు. దీనిని బట్టి చూస్తే సంస్థ యాజమాన్యంకు ప్రమోషన్లు పొందిన వారినుంచి బారిస్తాయిలో లంచాలందినట్లే అనేదానికి ఏమాత్రం సందేహం లేదన్నారు. ప్రభుత్వ అధికారులుగా ఉండి ఆదేశాలను కూడా తుంగలో తొక్కి, వెనుక వారిఉద్యోగాలకు కూడవచ్చే మొప్పును కూడా లెక్కబెట్టకుండా చేస్తున్న వీరి దైర్యం చూస్తుంటే, రిటైర్డ్ అయితే వచ్చేదానికంటే ఎన్ని వంతులు అధికంగా పధోన్నతులు పొందిన వారినుంచి తీసుకున్నారో అంతుబట్టడం లేదన్నారు. వీరికి ఎంతమాత్రం రాజకీయనాయకుల అండ, భరోసా ఉంటే మాత్రం ఇంతటి ఆగాయిత్యానికి బరితేగించడం దారుణంగా ఉంది. ఇలాంటి లంచాలకు పాల్పడి ఎంతో మంది పెద్ద, పెద్ద అధికారులు ఉద్యోగాలు కోల్పోయి, జైళ్ళ పాలు అయినా, ఒకవైపు కళ్ళకు కనబడుతున్నా, ఇంకా ఇలాంటి అవినీతికి పాల్పడి అక్రమ ఆధాయాలానే పణంగా పెట్టుకొని పని చేస్తున్నారంటే ఈసంస్థ యాజమాన్యం కే ఎరుక అనడంలో ఏమాత్రం సందేహం లేదు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్న వాటిని కూడా లెక్కబెట్టకుండా అయిన వారికి ఆకులో, కానివారికి కాంచాలలోఅనే చందంగా యాజమాన్యం తీరుంధన్నారు.ఈసమస్య పరిష్కారం కోసం ఏ. ఎల్. సి నికలిసి కార్మికులు సమస్యలు పరిష్కారానికి వెళతామన్నారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

**కళాశాలలు, స్కూల్స్‌కు సెలవులు**

**అధికారుల సమీక్షలో ఆర్డీఓ మురళి**



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీఓ

**మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్‌తుఫాన్ ప్రభావం వల్ల రెండు రోజులు పాటు భారీ, అతిబారీగా వర్షాలు పడే అవకాశం ఉండడం వల్ల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి సూచించారు. తుఫాన్ పట్ల శుక్రవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, విద్యుత్, పశువర్ధకశాఖ, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, మండల పరిషత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వాగులు, వంకల పట్ల అప్రమత్తండగా ఉండాలన్నారు. ముఖ్యంగా పట్టణ నడిబొడ్డున ఉన్న బాహుదా, కురవంక, బుగ్గకాలువ ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తుఫాన్‌లో ఎవరూ నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు కూడా చెరువులు, వాగులు వద్దకు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షంలో ఎలాంటిఅవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్డీఓ, మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయంలో తుఫాన్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా కంట్రోల్ రూములో ఉన్న వారికి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అధికారులు ఎవరూ తుఫాన్ ముగిసే వరకు సెలువులు పెట్టరాదని ఆదేశించడం జరిగిందన్నారు. తుఫాన్‌కు సంబంధించి జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తూచా పాటించాలన్నారు. తుఫాన్‌కు సంబంధించి మైకుల్లో అనౌన్స్ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఈఈ రాజశేఖర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.


**తుఫాన్ వర్షాలతో వరి రైతుల్లో ఆందోళన** IVలో



**జగనన్న భూ హక్కు రైతుల చేతికి పాశుపతాస్త్రం** IVలో

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

## ఘనంగా వికలాంగుల దినోత్సవం

కడప, డిసెంబరు 9, ప్రభాతవార్త:



దాతల సహాయ సహకారంతో శుక్రవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఆది గాయత్రి వికలాంగ సంఘం అధ్యక్షులు వాసం వెంకటేశ్వర్లు మరియు రామాయణం రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణం నందు నందు ఘనంగా వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఆవుల బసిరెడ్డి మాట్లాడుతూ వికలాంగులందరూ ఎలాంటి ఒత్తిడితో కృంగిపోకుండా మానసిక ధైర్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగులు సంఘటితంగా సమైక్యంగా ఉంటేనే వారి వారి సమస్యలు ను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఓబులంపల్లికి చెందిన విజయ కుమారిని దుశాలవతో ఘనంగా సత్కరించడం జరిగింది కార్యక్రమంలో సంఘం నేతలు ప్రధాన కార్యదర్శి కుందేటి చిన్న వెంకటసుబ్బయ్య ,చింతకుంట మహేష్ రెడ్డి ,దాడి చంద్ర ఓబుల్ రెడ్డి, రమణ వికలాంగ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఉన్నత విద్య అభ్యసించుటకై విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 8

ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించుటకై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో మంచి విద్యా కేంద్రాలలో విద్యనభ్యసించే వివరాలపై కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ జే.శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు శుక్రవారం స్థానిక ఐ.ఎం.ఏ మెడికల్ హాల్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులు కోసం కె.ఎల్ యూనివర్సిటీ (డీమ్డ్ విశ్వవిద్యాలయం) డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు జూనియర్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జె. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య తరువాత ఉన్నత విద్యా ప్రమాణాలు గల కోర్సును ఎంచుకొని విద్యార్థులు తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తమ యూనివర్సిటీలో బోధిస్తున్న పలు కోర్సులు, రాబోవు రోజుల్లో వాటి ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. షణ్ముఖ, ప్రొఫెసర్ డా. రఘు, పలు జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 9, ప్రభాతవార్త:



స్థానిక 34వ డివిజన్‌లో అమృత్ పైపులైన్ కోసం గుంతలు తవ్వి పైప్‌లైన్ వేశారు. అంతే వదిలేశారు. గల్లీలో నడవడమే కష్టం కావడంతో స్థానికులు డివిజన్ కార్పొరేటర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో శుక్రవారం కార్పొరేటర్ అలీ అక్బర్ తన సొంత నిధులతో గుంతలు పూడ్చి వేసి రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టడంతో ప్రజలు ఆయనకు జేజేలు కొట్టారు. ఆయన ఈ ఈ కాలంలో కూడా సొంత నిధులతో సేవలు అందించడం అంటే మామూలు విషయం కాదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 34వ డివిజన్ కార్పొరేటర్ అలీ అక్బర్ వీధి రోడ్డును మరమ్మతు చేయడంతో స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పీసీసీ అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 9, ప్రభాతవార్త:



శుక్రవారం విజయవాడలోని వేదిక కల్యాణ మండపంలో నూతనంగా పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గిడుగు రుద్ర రాజుకు కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు అభినందన తెలిపారు. గిడుగు రుద్రరాజు నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉన్నదని, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా గిడుగు రుద్రరాజు పార్టీకి మంచి సేవలు అందించారని పీసీసీ ప్రెసిడెంట్‌గా ఏపీకి అదే విధంగా సేవలు అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అయితేనే ఈ దేశానికి దిశ దశ చూపగలదని ప్రజలు భావిస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందని గిడుగు రుద్రరాజు ఒక సమర్థవంతమైన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా నేతలు పాల్గొన్నారు.

## గీతాంజలి డిగ్రీ కాలేజీలో రక్తదాన శిబిరం

రాజంపేట, డిసెంబరు 9,

ప్రభాతవార్త:



రాజంపేట పట్టణంలోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో శుక్రవారం శ్రీదీప బ్లడ్ బాంక్ రాయచోటి వారి ఆధ్వర్యంలో రక్తధాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చలపతి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడే పేదలకు అత్యవసర పరిస్థితులలో ఉచితంగా రక్తం అందించేందుకు ఈశిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీనికిగాను పట్టణంలోని హెచ్. డి. ఎఫ్. సి బాంక్ వారు ఆర్థిక సాయం చేశారన్నారు. వీరి ఆర్థిక సౌజన్యంతో ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల కరెస్పాండెంట్ వినోద్ కుమార్ అన్నారు. దీనిద్వారా సుమారు 70మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని కరెస్పాండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు స్విస్ట్‌లో కాలేజ్ ఆఫ్ క్యాంపస్ డ్రైవ్

కడప కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త:

కడప నగర శివార్లలోని స్విస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.సి.రాజగోపాల్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి నారాయణరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌కు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. 19 నుంచి 32 సంవత్సరాల వయసు వారు కోవిడ్ నిబంధనలు పాటించి హాజరుకావాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 855 5996396 నంబరును సంప్రదించాలన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఛైర్మన్ రాజోలి సాయి శరణ్‌రెడ్డి తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

అట్లూరు, డిసెంబరు 09

ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డా॥ హమీద ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా జిల్లా అడిషనల్ డిఎంహెచ్‌వో ఖాదర్ వల్లి విచేసి గర్భిణీ స్త్రీలకు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులుగా ఉన్నపుడు తీసుకోవలసిన పౌష్టికాహార విలువలపై, బీపి, షుగర్, ఫ్రై డే, డ్రై డే, ప్రతి శుక్రవారం గ్రామ పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో మురళీ కృష్ణ, పిఎన్ఎం లక్ష్మీదేవి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణలో అధికారుల వైఫల్యం

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త:

జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫీజుల రూపంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అక్రమ వసూళ్లు చేస్తున్నారని పలుమార్లు జిల్లా విద్యా శాఖాధికారి దేవరాజు, డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డికి పిర్యాదు చేసినా నిర్లక్ష్యం వహిస్తూ నియంత్రించడంలో పూర్తిగా విఫలం చెందారని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు పరీక్ష ఫీజు రూ.125కు బదులు రూ.వెయ్యి, రూ. 1500 వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఫీజుల అధిక దోపిడీని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు నరసింహ, గౌస్, హర్షద్ అలీ పాల్గొన్నారు.

## దొరసానిపల్లెలో భూహక్కు పత్రాల పంపిణీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే చేసిన 614 ఎకరాల భూములకు స్థానిక సచివాలయంలో తహసిల్దార్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దొరసాని పల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో 149 మంది రైతులకు సంబంధించిన 614 ఎకరాల భూములకు జగనన్న భూ హక్కు పథకం కింద సమగ్ర రీసర్వే నిర్వహించామన్నారు. అందులో భాగంగా 291 ల్యాండ్ పార్సల్ మ్యాపు పెద్ద పొందుపరిచామన్నారు. ఈ బృహత్తర మైన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. మండలంలోని రైతులు ప్రభుత్వ సమగ్ర రీ సర్వే సజావుగా కొనసాగేలా అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఎంపీటీసీ సభ్యులు సుప్రియ, వైసిపి నాయకులు అరవ మునివర, సచివాలయ సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓఎస్‌టీ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన ఉర్దూ విద్యార్థులు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 9,

ప్రభాతవార్త:



కడప నగరంలోని నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ అఫ్జల్‌బాషా, షేక్ ఉమర్ హుసేన్, షేక్ ముస్తఫా, షేక్ ఫజలుర్ రహీంలు పసిడి పథకాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పుష్పలత అభినందించారు. కర్నాటకలోని బెంగళూరు నగరంలోని యశ్వంత్‌పురం కబడ్డీ స్టేడియంలో నేషనల్ ఓపెన్ తైక్వాండో పోటీలు డిసెంబరు నెల 3, 4 తేదీల్లో మాస్టర్ పెంచలయ్య, రవికుమార్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. కర్నాటక, తమిళనాడు, కేరళ, ఏపీ రాష్ట్రాల నుంచి దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొన్న నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మాస్టర్ షంషీర్ వద్ద శిక్షణ పొంది విభాగాలలో పసిడి పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, శిక్షకుడిని పాఠశాల సిబ్బంది సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీడీ సాజిద్, మహ్మద్ ఆయూబ్, కరీముల్లా, ఇలియాస్ బాషా, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఖాజా మైనుద్దీన్, ఎఫ్ఎం కరీముల్లా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో దళిత గిరిజనులకు మహర్దశ

**- ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి**

తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని దళిత, గిరిజనుల సమస్యలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసి మీకు అండగా నిలుస్తామని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల వారీగా దళిత, గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారానికి సంబంధిత అధికారులను సభలోనే ఆదేశించారు. ఈ సందర్భంగా దళిత నేతలు వేటా మల్లికార్జున, భాస్కర్, వెంకటప్ప, రఘుపతి, కుమార్, రమణ స్మశాన వాటికలు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, విద్యార్థులకు పాఠశాల సౌకర్యం, జగనన్న ఇళ్ల ఆర్థిక ఇబ్బందులు, విద్యుత్తు, భూ సమస్యలతో పాటు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన తహసీల్దారు కళావతి ఇప్పటికే కొన్ని చోట్ల స్మశానాలకు స్థలం చూపించామని స్థలం లేని చోట దళితుల ఆమోదం మేరకు స్థలం కొని వారికి అప్పగించడానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ దళిత గిరిజనుల సమస్యల పరిష్కారానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మీ సేవ కోసం పరితపిస్తున్నట్లు చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 24 గంటలు ఎమ్మెల్యేతో పాటు మేము అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, మండల స్థాయి అధికారులు, దళిత, గిరిజనులు పాల్గొన్నారు.

## 2 ద్విచక్రవాహనాలు ఢీ : ఒకరు మృతి

తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:



రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని అందులో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి మృతి చెంది మరొకరు ఆసుపత్రిపాలైన సంఘటన మండలంలోని గోపిదిన్నె పంచాయతీలో వెలుగు చూసింది. మండలంలోని ఆర్ఎన్.తాండా పంచాయతీ ఎద్దుల వేమన్న గారిపల్లె దళితవాడకు చెందిన కదిరి చిన్న మల్లయ్య(55) తంబళ్లపల్లెలో తన పని ముగించుకొని ఎక్సెల్ ద్విచక్ర వాహనంలో తన స్వగ్రామానికి బయలుదేరాడు. గోపిదిన్నె పంచాయతీ ఉప్పులూరు వాండ్లపల్లికి చెందిన మూడే రమణ నాయక్ (52) సొంత పనులపై తంబళ్లపల్లెకు తన వాహనంలో బయలుదేరాడు. ఎర్ర గుండ్లపల్లె బస్సు స్టాప్ సమీపంలో పుల్లన్నకుంట వద్ద రెండు ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చిన్న మల్లయ్య తీవ్ర గాయాలకు లోనై అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చిన్నమల్లయ్య మృతితో భార్య, ముగ్గురు పిల్లలు బోరున విలపించారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి తరలించినట్లు ఎస్సై శోభారాణి విలేకరులకు తెలిపారు.

## రాయచోటి ప్రజలకు అందుబాటులోకి రైతు బజార్

రాయచోటి రూరల్, డిసెంబర్ 9ప్రభాతవార్త




రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో రాయచోటి ప్రజలకు రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఏడి త్యాగరాజు,జిల్లా వ్యవసాయ శాఖ సలహామండలి సభ్యులు దిన్నెపాడు రవిరాజుతో కలిసి రైతు బజారును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అద్దె గదులను రైతులకు వ్యాసారస్తులకు కేటాయించిన వారు ముందుకు రాలేదని వారిస్థానంలో కొత్తవారిని తీసుకువచ్చి అన్నమయ్య జిల్లా రాయచోటిలో నడిబోడున ఉన్నటువంటి రైతు జబార్‌ను రాయచోటి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు నూతన మార్కెట్ కమిటీ ఆలోచనలో ఉన్నారు. ఈ రైతు బజార్ ప్రారంభమైతే తక్కువ ధరలకే కూరగాయాలు వినియోగంలోకి వస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి సుస్మిత, డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, రైతులు లోకేష్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆర్‌సీపీ జెండా ఆవిష్కరణలు

**- రాయలసీమ పోరాట వాదులకు పిలుపునిచ్చిన రాష్ట్రష కార్యదర్శి**

కడప ఏడురోడ్లు, డిసెంబరు 9, ప్రభాతవార్త:



రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ 6 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని కడప నగరంలో 16 ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించామని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్యనగర్‌లో శుక్రవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ 2016 డిసెంబరు 9వ తేదీ రాయలసీమ హక్కుల కోసం, రాయలసీమ వలసలను ఆపడం కోసం, రాయలసీమలో ఆత్మహత్యలను కాపాడడం కోసం, రాయలసీమలోని నిరుద్యోగులకు ఉపాధి కోసం ఉద్యోగం కోసం శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమలోనే రాజధాని స్థాపించడం కోసం విభజన హామీలను అమలు కోసం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిటస్టు పార్టీ కమిటీ సభ్యులు శంకర్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి మగ్బుల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి, తస్లీం, సుబ్బరాయుడు రమేష్, బాల చెన్నయ్య, ప్రసాద్, నాయకులు రవి, గంగన్న, చెన్నయ్య, సిద్ద, అజయ్, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, హరిబాబు, కరిమున్ పాల్గొన్నారు.

## సాంప్రదాయ నృత్య ప్రదర్శనలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలోని డైట్ కళాశాలలో 2022-23 ఉమ్మడి జిల్లా స్థాయిలో కళా ఉత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఉమ్మడి రెండు జిల్లాల స్థాయిలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని అక్షయ పదో తరగతి జానపద నృత్య ప్రదర్శనలకు ఎంపికై ద్వితీయ బహుమతి మహాలక్ష్మీ ఇంటర్ విద్యార్థిని జానపద గేయాలలో ద్వితీయ బహుమతి సాధించి డీఈవో రాఘవరెడ్డి, డైట్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని అక్షయ, మహాలక్ష్మిని ప్రిన్సిపల్ రేఖ, వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, అధ్యాపకులు శివశంకర్‌రెడ్డి, నిత్యపూజయ్య, శ్రీకళ, ఉపాధ్యాయుడు మురళీ నాయక్ అభినందించారు.

## పరివర్తన్ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకే రక్తదాన శిబిరం

కడప కార్పొరేషన్, డిసెంబరు 9,

ప్రభాతవార్త:



వైద్య చికిత్సలకు కావాల్సిన రక్తాన్ని దాతల నుంచి సేకరించి భద్రపరుస్తున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అధికారులు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కడప నగరంలోని సంధ్య సర్కిల్ దగ్గర హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రక్తశిబిరాన్ని ఏర్పాటు చేసింది. పరివర్తన్ సమాజంలో సాకారాత్మక మార్పు తీసుకు వచ్చేందుకే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో చేరే ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం ఉంటుంది. ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుంది. అందుకే రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంక్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఎండీహెచ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మహ్మద్ నవీద్, రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. బ్యాంక్ అధికారులు శాలువ కప్పి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

**వర్షంలోనూ నిర్వహించిన ఎమ్మెల్యే రాచమల్లు**

ప్రొద్దుటూరు, డిసెంబర్ 8

ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కల్లూరు గ్రామంలో జోరు వర్షం కురుస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ వారికి సమాజంలో గౌరవాన్ని పెంచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు కుటుంబంలోని పిల్లల చదువుల దగ్గర నుండి వృద్ధుల పింఛన్ల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాన బోయిన శేఖర్ యాదవ్, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ గ్రామ ఇన్చార్జ్ కల్లూరు నాగేంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి, ఉపసర్పంచ్ నరేంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు ఇంజనీటి రెడ్డమ్మ, వైసిపి నాయకులు బండారు సూర్యనారాయణ, స్థానిక గ్రామ నాయకులు పుల్లారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, భరత్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, శేషారెడ్డి, దానం, ఓబులేసు, బాల వెంకటయ్య, ఎల్లయ్య, గురుసన్న, రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు చేయూత అభినందనీయం

**- పశు వైద్యాధికారి నిత్యానంద్**

బద్వేలు అర్బన్,

డిసెంబరు 09

ప్రభాతవార్త :



వస్తు సామాగ్రిని వితరణ చేస్తున్న డా॥ బింగుమళ్ళ నిత్యానంద్ కుటుంబ సభ్యులు.

పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ఉండే అనాధ వృద్ధులకు అవసరమైన స్టీల్ బకెట్లు, ప్లాస్టిక్ బకెట్లు, జగ్గులు, నవారుతో పాటు పలు రకాల వస్తు సామాగ్రి మరియు స్వీట్లు, పండ్లను బి.మఠం మండల పెద్దిరాజుపల్లె పశు వైద్యాధికారి డా॥ బింగుమళ్ళ నిత్యానంద్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తులసి రాజన్న, ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయ్ చింతకుంట కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ లు మాట్లాడుతూ ఆశ్రమంలో ఉండే అనాధ వృద్ధులను దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమైన వస్తు సామాగ్రి, స్వీట్లు, పండ్లను డా॥ నిత్యానంద కుటుంబ సభ్యులు వితరణ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. డా॥ నిత్యానంద్, సతీమణి మౌనిక ల కుమారుడు మోక్ష్ నయన్ జన్మ దినోత్సవం పురస్కరించుకొని అనాధ వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని పలువురు వృద్ధులు మనస్ఫూర్తిగా జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తులసి సుబ్బరత్నమ్మ, చింతకుంట సుదర్శన్‌తో పాటు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్ రాజు**

పెండ్లిమర్రి, డిసెంబరు 9, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాండోస్ తుఫాన్ కారణంగా మం దల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు ఉదయ్‌బాస్కర్‌రాజు తెలి పారు. ప్రజలు పొలాల వద్దకు, వంకలు, వాగులు తదితర ప్రదేశాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలుంటే ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సదస్సు

కడప లీగల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:



చెన్నూరు మండలం శాటిలైట్ సిటీ నందు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1948 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ఆమోదించిన రోజు జ్ఞాపకార్థం సందర్భంగా డిసెంబరు 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని అధికారికంగా 1950 నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మానవ హక్కుల దినోత్సవం నినాదం అందరికీ గౌరవం, స్వేచ్ఛ మరియు న్యాయం, చర్యకు పిలుపు. 1993 అక్టోబరు 12న మానవ హక్కుల కమిషన్ను ఏర్పాటు చేశారన్నారు. పీఎన్‌డీటీ చట్టం గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది చంద్రకాంతమ్మ, దాదాస్ సంస్థ ప్రెసిడెంట్ రవికుమార్, శాటిలైట్ సిటీ సుబ్బిరెడ్డి, రవికుమార్, వాలంటరీ రజియా, గ్రామ సచివాలయ ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు

**- రాయలసీమ జోనల్ కన్వీనర్ సాజిద్ హుసేన్**

కడప వైద్య విభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త:



గుజరాత్ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆరు సీట్లు చేసుకొని 13 శాతం ఓటర్లు నమోదు కావడంతో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమ్ ఆద్మీ పార్టీ 8వ జాతీయ పార్టీగా గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని ఆమ్ ఆద్మీ పార్టీ రాయలసీమ జోనల్ కన్వీనర్ సాజిద్ హుసేన్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు కేజ్రీవాల్ విద్య, వైద్యం సామాన్యులకు అందాలనే ఉద్దేశంతో పార్టీని ఆవిర్భావించి ఢిల్లీతో పాటు పంజాబ్, గోవా తదితర రాష్ట్రాల్లో ఓట్ల శాతం పెరగడంతో జాతీయ పార్టీగా గుర్తింపు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోఆర్డినేటర్ రహ్మతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాదాపీర్, వేంపల్లె మండల సభ్యులు పీరూబాషా, సలీం, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహంలో బాధపడుతన్న విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 8

ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 14 వ వార్డు శ్రీనివాస నగర్‌లో నివసిస్తూ ఏడవ తరగతి అభ్యసిస్తున్న అబ్దుల్ తౌషీఫ్ తన మూడవ ఏట నుండి మధుమేహంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు చేతుల మీదుగా విద్యార్థి తల్లికి నగదును అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గతంలో 14వ వార్డు సందర్శించగా, జీవన జ్యోతి హైస్కూల్ నందు ఏడవ తరగతి చదువుతున్న అబ్దుల్ తౌషీఫ్ తన మూడు సంవత్సరాల వయసు నుండి మధుమేహంతో బాధపడుతున్నాడని, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న తల్లిదండ్రులు నెలకు పది వేల రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందిస్తున్నారని కౌన్సిలర్ జిలాని భాష ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల నగదును అబ్దుల్ వైద్య ఖర్చుల నిమిత్తం అందెల ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చారన్నారు ఇచ్చిన మాట మేరకు విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా అబ్దుల్ తల్లిదండ్రులు, వార్డు కౌన్సిలర్ జిలాన్ బాషా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి ముఖ్యమంత్రి ఆశయం : ఎమ్మెల్యే

రైల్వేకోడూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని, రైల్వేకోడూరు శాసనసభ్యులు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సాయంత్రం భారీ వర్షంలో గడప గడపకు మన ప్రభుత్వం కార క్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి సంబంధిత అధికారులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రానున్నది ఎన్నికల సమయమని, ప్రతిఒక్క గ్రామీణ ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా తమకు లబ్ది చేకూరిందా లేదా అన్న కార క్రమాన్ని కనుగొనేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం వర్షంలో కొరముట్ల శ్రీనివాసులు సంబంధిత సిబ్బందితో గడప గడప కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులుకు అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పొలిమేర నుండి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగార్జున, తహశిల్దారు రామ్మోహన్, వైసిపి నాయకులు చియ్యవరం విష్ణు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, సుధాకర్‌రాజు, ఎపిఒ ఉమామహేశ్వర్‌రావు, హౌసింగ్ మురళి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి రమేష్‌తో పాటు జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం పాదయాత్రకు బయల్దేరిన సిపిఐ నాయకులు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 9ప్రభాతవార్త:



ఉక్కు పరిశ్రమ స్థాపన కొరకు కాశినాయన, కలసపాడు, బి.కోడూరు, పోరుమామిళ్ళ మండల ముఖ్య నాయకులు పాదయాత్రకు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ వారి బృంధంతో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్య తీర్థం నుండి, కడప వరకు ఉక్కు పరిశ్రమ వెంటనే ప్రారంభించాలని, పాయయాత్రకు ప్రజలు, విద్యార్థులు, యువకులు, రైతులు, మహిళలు ప్రతి ఒక్క స్వచ్ఛంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సుబ్బారెడ్డి, జాకోబ్, చెన్నయ్య, ఇన్‌షాప్ మండల నాయకులు మస్తాన్ బాషా, రవీంద్ర, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బాలబాలికలకు క్రిస్మస్, నూతన సంత్సరం సందర్భంగా దుస్తులు పంపిణీ

పోరుమామిళ్ళ రూరల్,

డిసెంబర్ 9ప్రభాతవార్త:




పోరుమామిళ్ళలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమస్ రెడ్డి చిత్తా దంపతులు వెంకటాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అవర్ లేడీ ఆఫ్ ఫాతిమా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చదువుతున్న బాలబాలికలు 820 మందికి క్రిస్మస్, నూతన సంవత్సరాల పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అలకరించాలన్నారు. క్రమశిక్షణ శిక్షణ కలిగినప్పుడే మనం అనుకున్న కోరికలను సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సివిల్‌సప్లైపై సర్పంచులకు సమాచారం ఇవ్వండి : ఎంపిపి



పెద్దమండ్యం డిసెంబర్ 9 ప్రభాతవార్త

సివిల్‌సప్లైలో నిత్యావసరవస్తువులు ఏవి పంపిణీ చేస్తున్నారో సర్పంచులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఎంపిపి అన్నారు. శుక్రవారం మండలసర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోధికారులు సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సచివాలయంకు రూ. 20లక్షలు మంజూరు అయ్యాయని వాటిని వినియోగించు కోవాలన్నారు. గెల్ల ంవారిపల్లెకు 8ఇండ్లకు మార్కింగ్ ఇవ్వలేదని స్మశానవాటికకు సథలంకేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపిటిసి జయరాం నిలదీశారు. శిద్దవరంలో నీటిసమస్య ఉన్నాసర్పంచ్ స్పదించడంలేదని ఎంపిటిసి రుక్మాంగధరెడ్డి అన్నారు.కొత్తగా మళ్ళీ793 ఇండ్లకు ప్రతిపాదనలు పంపినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ తెలిపారు. కలిచెర్లకు పిహెచ్‌సి సెంటర్ మంజూరుకు జాప్యం జరుగుతుందని వెంటనే మంజూరుచేయాలని సర్పంచ్ విశ్వనాథ కోరారు. బొబ్బలవ్యాదిపై పశువులకు సరైనవైద్యం అందించాలని సిగొల్లపల్లె విశ్వనాద్‌రెడ్డికోరారు.వాటర్‌షెడ్‌పనులకు యాక్షన్‌ప్లాన్ అప్రూవల్‌కు పంపామని పివోఅన్నారు. ఎన్‌ఆర్‌ఈజిఎస్ పనులు సక్రమంగా జరుగుతున్నాయని కూలీలశాతం పెంచినట్లు ఎపివో మురళీ అన్నారు. మహిళా సంఘాలకు శ్రీనిధినిధులు 2 కోట్లకుపైగా మంజూరు చేశామని, చిరువ్యాపా పారులకు సహకారం అదిస్తున్నట్లు ఎపిఎంతెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిడివోశ్రీధర్, వైస్ ఎంపిపిచంద్రారెడ్డి, కోఆప్షన్ ఖాదర్‌వల్లి. సర్పంచ్‌బాషా, బయ్యారెడ్డి, తిరుపాలు,చంద్రారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## రూ.15లక్షలతో రైతుసహకార సంస్థ నిర్మాణానికి భూమిపూజ



పెద్దమండ్యం డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలో కామధేనురైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకారసమస్థకి ఉద్యాన శాఖద్వారా రూ.15లక్షలు మంజూరైనట్లు ఉద్యానశాఖ అధికారిణి తేజస్వి ని అన్నారు. శుక్రవారం భవననిర్మాణంకు సింగిల్‌విండో అద్యక్షులు కలిచెర్ల సుధాకర్‌రెడ్డి చేతులుమీదుగా భూమిపూజ చేశారు. దీని ద్వారా రైతులకు ప్రభు త్వం రాయితీ పై అందిస్తున్న అన్నిదాణా, ఎరువులు అందుబాటులో ఉంటాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పూర్ణచంద్రికరమేష్ ఎంపిటీసి జయరా , సర్పంచ్‌బాషా, కామధేను రైతులు సంస్థ బోర్డ్‌మెంబర్స్, సిఈవో పాల్గొన్నారు.

## తుఫాన్ చలితో వణుకుతున్న ప్రజలు

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా రెవెన్యూ డివిజన్ పరిదిలోని ప్రజలు చలి, ఈదూరు గాలులతో వణుకుతున్నారు. బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్‌తో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకే చలి తీవ్రత ఉండడం వల్ల వృద్దులు, పిల్లలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. స్వెటర్లు, చలికోట్లు ధరించి తిరుగుతున్నారు. ఇంకా రెండు రోజులు పాటు తుఫాన్ వర్షాలు ఉండడం వల్ల పలువురు ఇండ్లకే పరిమితం అవుతున్నారు. ఇక అధికారులు తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు ఇవ్వడం, కళాశాలలకు, స్కూల్స్‌కు రెండు రోజులు పాటు సెలువులు ఇవ్వడం వల్ల ఇండ్లవద్దే ఉంటున్నారు. చిన్నపాటి వర్షానికే చల్లబడే మదనపల్లె వాతావరణం మాండూస్ తుఫాన్ వల్ల మరింత చల్లదనంగా మారిపోయింది. ఇంటినుంచి బయటకు రావాలంటేనే చలితో వణుకుతున్నారు.

## ముందస్తు ఎన్నికలకు సిద్దంగా ఉండండి

**టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్**



మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు జరిగితే సిద్దంగా ఉండాలంటూ తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రూరల్ మండలంలోని బసినికొండ పంచాయితీ గంగన్నగారిపల్లె నందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ నాయకత్వంలో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీపట్ల స్పందన కనపడుతోందన్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్దం చేస్తున్నారని టిడిపి కార్యకర్తలుకూడా సిద్దంగా ఉండాలన్నారు. ప్రభుత్వం చేపుడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు వెలుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిని నారా చంద్రబాబు నాయుడును ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, నాయకులు కత్తి లక్ష్మన్న నవీన్‌చౌదరి, బాలప్ప, వెంకటరమణ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 12న ఎస్ఈబి స్టేషన్‌లో వాహనాల వేలం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

పట్టణంలోని వివిధ ప్రోహిబిషన్ కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలకు ఈనెల 12న ఎస్ఈబి పోలీసులు వేలం నిర్వహించనున్నట్లు సిఐ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు 12న ఉదయం 9గంటలకు స్టేషన్‌లో డిపాజిట్ చెల్లంచి వేలం పాటలో పాల్గొనవచ్చునన్నారు. హెచ్చుపాటదారునికి తప్ప మిగతా వారికి వేలం ముగిసిన వెంటనే డిపాజిట్ రుసుం వాపసు ఇవ్వబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎస్ఈబి స్టేషన్ నందు పొందవచ్చునని సిఐ తెలిపారు.

## నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు : డిఎస్‌పి కేశప్ప



మదనపల్లెక్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

మదనపల్లె పోలీస్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకొని శాంతి భద్రతలకు కృషి చేస్తానని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. శుక్రవారం ఆయన మదనపల్లె డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఉంటారని ఈ ప్రాంతం రాష్ట్రంలోనే ఎంతో పేరు పొందిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఎస్‌ఐగా పనిచేసిన అనుభవం ఉందని, అదే విధంగా ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. సబ్‌డివిజన్‌లోని పోలీసులు అధికారుల అందరిని సమన్వయం చేసుకొని ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకొంటానన్నారు. ముఖ్యంగా స్పందనా సమస్యలపై సత్వర చర్యలు తీసుకొంటానన్నారు. డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పట్టణంలోని సిఐలు, ఎస్‌ఐలు ఆయనను కలసి అభినందించారు.

## జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు జ్యోతిరావుపూలే విద్యార్థిని ఎంపిక



నందలూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ఆల్విన్ దగ్గర ఉన్న మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థిని బి.పూజిత నేషనల్ లెవల్ హ్యాండ్‌బాల్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 11న బీహార్‌లో జరగబోయే హ్యాండ్‌బాల్ పోటీల్లో మా విద్యార్థిని పాల్గొంటారని ఆమె తెలిపారు. అలాగే నేషనల్ హ్యాండ్‌బాల్ కోచ్‌గా మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు సునీత ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వీరికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## వాలంటీర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

చిన్నమండెం.డిసెంబర్ 09 ప్రభాతవార్త

మండలంలోని బోనమల సి7, చిన్నమండెం సి22 వాలంటీర్ ఉద్యోగాలకు ఈనెల 9వ తేదీ నుంచి 14వ తేదీ లోపల 10వ తరగతి ఉత్తీర్ణులయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో దివ్య తెలిపారు. బోనమల ఓసి (మేల్) చిన్నమండెం బీసీ-ఎ కు కేటాయించారు. 1-6-22నాటికి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు నిండని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కొరకు ఎంపిడివో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## గ్రామ అభివృద్దికి ప్రణాళికలు



రామసముద్రం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్దం చేసి ప్రతిపాదనలు పంపాలని ఎంపిడిఓ సురేష్‌బాబు ప్రజాప్రతినిదులను కోరారు. మండంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సురేష్‌బాబు అధ్యక్షతన సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో గ్రామ అభివృద్దిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డి చలపతిరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు స్వచ్ఛందంగా పనిచేయాలని ప్రజలకు అధికారులకు వారిధిగా ప్రజా ప్రతినిధులైన మీచే గ్రామ అభివృద్ధి జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగాధర్‌నాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తు పనులు



రామసముద్రం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

మండలపరిధిలోని ఊటుగొల్లపల్లె గ్రామానికి రోడ్డు మరమ్మత్తు పనులు గురువారం ప్రారంభించారు. ఈ పనులను విశ్వనాథ్‌గౌడు కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు ఆంవి.శ్రీనివాస్‌గౌడు తన సొంత నిధులతో మరమ్మత్తుపనులు చేపట్టారు. ఈ గ్రామంలో సుమారు 30 కుటుంబాలు జీవిస్తున్నాయి. వీరు నిత్యం మండల కేంద్రానికి వెళ్ళి రావడానికి ఈ రోడ్డు మార్గం తప్ప మరో దారిలేకపోవడంతో రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో భాదలుపడేవారు. వీరు ఎదుర్కొంటున్న దుస్తితిని చూసి పారిశ్రామికవేత్త ముందుకు వచ్చి రోడ్డు మరమ్మత్తు పనులను సొంత నిదులతో నిర్మాణం చేయిస్తున్నారు. దీంతో గ్రామస్థులు, విద్యార్థులు శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి



రామసముద్రం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

మండలంలోని చెంబకూరు హైస్కూల్ విద్యార్థి బి.తేజ స్కూల్‌గేమ్స్ పెడరేషన్ అండర్-17 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం విష్ణుప్రియ తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా త్రోబాల్ సెలక్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యారి ఈనెల 17న కడపజిల్లా కమలాపురంలో జరిగే ఈ పోటీలలో పాల్గొంటాడని పీడి చంద్రశేఖర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి**



కురబలకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపేలా వారిని ప్రోత్సహించాలని ప్రతి అధికారి కృషి చేయాలని కురబలకోట మండల ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఆర్‌బికే ఛైర్మెన్ అధ్యక్షతనజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో జరిగే మార్పుల వల్ల వ్యవసాయంలో రైతులు ఎక్కువ మోతాదులో క్రిమిసంహారక మందులు వాడడం వల్ల ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక నాణ్యత తగ్గి, గిట్టుబాటు కాక రైతులు నష్టపోతున్నారని ఆయనతెలిపారు. ఎంపిపి దస్తగిరిసాబ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని రైతులు ప్రోత్సహించాల్సిన అవసరం అధికార యంత్రాంగంపై ఉందన్నారు. మండూస్ తుఫాన్‌ప్రభావం పొంచి ఉందని అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ దీలీప్‌కుమార్, వ్యవసాయ అధికారిణి సుధ, వివిధశాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భవతులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి



కేవి.పల్లె, డిసెంబరు 9 ప్రభాతవారతః

ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల ఆధ్వర్యంలో గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె గర్భవతులతో మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వలన గర్భంలో ఏవైనా అవసరాలు ఉంటే త్వరగా గుర్తించి వెంటనే వైద్య సదుపాయం పొందేందుకు వీలవుతుందన్నారు. ప్రతి గర్భవతి రెంటు టెటనస్ ఇంజక్షన్లు వేసు కోవడంతో పాటు క్రమం తప్పకుండా ఐరన్ మందులు వాడాలన్నారు. ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ అంగన్‌వాడీ సిబ్బంది సమకూర్చిన భోజనం గర్భవతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రేష్మ, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, రమాదేవి, కష్ణమ్మ, గీతారాణి, చెన్నమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 11న శ్రీసీతారాములవారి కళ్యాణం

వాల్మీకిపురం, డిసెంబరు 9 ప్రభాతవార్తః

తితిదే ఆధ్వర్యంలోనే స్థానిక శ్రీపట్టాభిరామాలయంలో ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు శ్రీరాముడి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి కష్ణమూర్తి తెలిపారు. కళ్యాణోత్సవం ఆర్జితసేవా రూ.300లు చెల్లి ంచి స్వామి వారి కళ్యాణోత్సవ సేవలో పాల్గొనాలని సూచించారు. ఆర్జిత సేవలో పాల్గొనే దంపతులకు స్వామివారి వస్త్రాలతో పాటు ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈఅవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



చిన్నమండెం.డిసెంబర్ 09 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో దివ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై రెండు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2023-24 ఆర్థిక సంవత్సర వార్షిక ప్రణాళిక గురించి వివరించారు. అలాగే గ్రామ పంచాయతీలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవడానికి చేయవలసిన పనులను గురించి ట్రెయినర్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శ్రీనివాసులు, మండల విద్యాధికారి శివనాయక్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్స్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా రంగంలోనూ రాణించాలి



క్రీడాకారులతో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి

వేంపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలోనూ రాణించాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా వేంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ క్రీడలకు శుక్రవారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పులివెందుల కబడ్డీ టీమ్ అత్యంత ప్రతిభ కనపరిచి మొదటిస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులు కూడా చదువు, ఆటలు, పాటలు క్రీడల్లో పాల్గొని మంచి ఫలితాలు చూపి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. పులివెందుల కబడ్డీ టీమ్‌లో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉండటం ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు. క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈనెల 12, 13తేదీల్లో చిత్తూరు జిల్లా నగరిలో జరిగే జోనల్‌స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలవాలని టీమ్ క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు ఓబుళేసు, రామచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ క్రీడాకారులు రవిశంకర్, నాగేంద్ర, కబడ్డీజట్టు సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం



కొండాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త :

గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని వైద్యులు సుజాత, సాంబశివారెడ్డిలు అన్నారు. శుక్రవారం కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి వచ్చిన 48మంది గర్భిణులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షలలో నలుగురిని అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని, మంచి ఆహారం తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో బాల నరసింహులు, సూపర్‌వైజరు రాము, ఆరోగ్య కార్యకర్తలు, సీహెచ్‌వోలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సీసాలు స్వాధీనం



పులివెందుల, డిసెంబరు 9, ప్రభాతవార్త :

పులివెందులలోని కడపరోడ్డులో ఉన్న చందమామ దాబా సమీపంలో శుక్రవారం అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ రామాంజనేయులు తెలిపారు. మారుతి సుజికి కారులో కర్ణాటకకు చెందిన లీటరు పరిమాణం ఉన్న 114 మద్యం సీసాలు తీసుకువెళ్తున్న అంజి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పులివెందుల మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా నిందితునికి 14రోజుల రిమాండ్ విధించినట్లు ఆయన వెల్లడించారు. బెంగళూరులో మద్యం సీసాలను కొనుగోలు చేసి పులివెందులకు తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కల్యాణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులకు పోషక ఆహారం తప్పనిసరి : డాక్టర్ సృజన



నందలూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త

నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పోషక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని, చాలామంది రక్తహీనత కారణంగా పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం, తల్లి ప్రసవ సమయంలో రక్తస్రావంతో ఇబ్బంది పడుతున్నారని, కావున తప్పనిసరిగా ఇనుము అధికంగా ఉండే ఆహార పదార్థాలు, ఐరన్ మాత్రలు తీసుకోవాలని, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార యక్రమంలో భాగంగా 53 మంది గర్భిణులకు రక్తపరీక్షలు, మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఐరిస్క్ కేసులను తర్వాత జరిగే కార యక్రమంలో చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాలుకా పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, సూపర్‌వైజర్ హిమశంకరి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నష్ట నివారణపై పటిష్ట చర్యలు

**తహశిల్దారు మురళీకృష్ణ**



చిట్వేలి, డిసెంబరు 9 ప్రభాతవార్త

రాగల మూడు రోజుల్లో మాండూస్ తుఫాను తీవ్రరూపందాల్చే అవకాశం ఉన్నందువల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించేందుకు పటిష్ట చర్యలను చేపడుతున్నామని చిట్వేలి మండల తహశిల్దారు మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం మండల పరిధిలోని అన్నిశాఖల అధికారులతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించారు. తాను మాట్లాడుతూ మూడు రోజులు పాటు మాండూస్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందుగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల అధికారులందరూ అందుబాటులో ఉండి గ్రామస్థాయి అధికారులకు తగు సలహాలు సూచనలు చేస్తూ అందరం సంయుక్తంగా పనిచేస్తూ ఈ విపత్తును అధికమించాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని, ఉద్ధృతంగా ప్రవహించే నదులు, వాగులు దాటవద్దని తెలిపారు. 7674950721, 9701678023, 9848845078 ఈ నెంబర్లతో మండల పరిధిలోని కంట్రోల్ రూమ్ అందరికి అందుబాటులో ఉంటుందని ఎలాంటి ఇబ్బంది కలిగిన తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పద్మభూషణ్‌రెడ్డి, ఆర్ఐ శేషంరాజు, ఎంఇఒ మహేశ్వరరావు, విద్యుత్తు ఎఇ చలపతి, హౌసింగ్ ఎఇ సుధాకర్, ఎపిఒ చంద్రకళ, ఐసిడిఎస్, ఆరోగ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మండల పరిషత్ సర్వసభ్య సమావేశం**




బద్వేలు రూరల్, డిసెంబరు 09 ప్రభాతవార్త :

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎంపిపి బిజివేముల రమణమ్మ పే ర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల ఎన్జీవో హోం నందు ఎంపీడీవో రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశానికి తహసీల్దారు, జడ్పీటీసి, ఎంపీటీసి, సర్పంచ్‌లు, ఉన్నతాధికారులు, అధికారులు హాజరై సమావేశంలో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, మండల ఎంపిపి రమణమ్మ, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణయ్యలు మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన నిరుపేదలకు జగనన్న పక్కా గృహాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, జడ్పీటీసి చిన్న పోలిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బుట్టా నరసింహా రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్‌లు గోపాల్ రెడ్డి, జయసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, వంకెల రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరసింహ యాదవ్‌తో పాటు విద్యుత్ శాఖ, భాను గురు ప్రసాద్, రామ్‌క్రిష్ణా, సుబ్రమణ్యం, రాధాకృష్ణారెడ్డి, చంద్రమోహన్, నాగలక్ష్మి, తిమ్మయ్య, వీరశేఖర్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, రాధాకృష్ణ, రామశేఖర్ రెడ్డి, వేమారెడ్డి, రమణయ్య, పవన్ కుమార్, సుభాష్ చంద్ర, నారాయణ మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాండూస్‌తుఫాన్‌పై కాల్‌సెంటర్లకు సమాచారంఇవ్వండి..డిటి

పెద్దమండ్యం డిసంబర్ 9 ప్రభాతవార్త

రానున్న మాండాస్‌తుఫాన్ ప్రభావం భారీగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాపీల్దార్ అధికారులకు హెచ్చరికలు జారీచేసినట్లు డిటివెంకటేష్ తెలిపారు.ప్రతిసచివాలయంలో అధికారులు అందుబాటులో ఉంటారని, ఈ తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణం,ఇండ్లు,రోడ్లు,పంటలు దెబ్బతిన్నా ఎలాంటి నష్టం వాటిల్లినా సమాచారం ఇవ్వాలని అన్నారు.ఇందుకు మూడురోజులు ఏఅధికారికి శలవులు ఇవ్వలేదన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని భారీతుఫాన్ కారణంగా భారీగావర్షాలు పడేఅవకాశం ఉన్నందునా సకాలంలో స్పందించి సహాయసహకారాలు అందించాలని కోరారు.

## మోటరు సైకిళ్ల నిందితులు అరెస్టు

వాల్మీకిపురం, డిసెంబరు 9 ప్రభాతవార్తః

పలు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా మోటారు సైకిళ్లను దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సంఘటన వాల్మీకిపురం పట్టణ సమీపంలోని ఇరానీ కాలనీ దగ్గర శుక్రవారం చోటుచేసుకుంది. డీఎస్పీ శ్రీధర్ కథనం మేరకు మొలకలచెరువు మండలానికి చెందిన నల్లా శ్రీరాములు(30) ప్రస్తుతం మదనపల్లె చంద్ర కాలనీలో నివాసం ఉంటున్నాడు, అలాగే తిరుపతికి చెందిన దేవరకొండ జాను (20) సైతం చంద్ర కాలనీలో నివాసం ఉంటూ ఇద్దరు స్నేహితులుగా మారి దొంగతనాలకు పాల్పడి, వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి, వాల్మీకిపురం, చింతలవారిపల్లె పీలేరు తదితర ప్రాంతాలలో ద్విచక్రవాహనాలను దొంగలించడంతోపాటు పీలేరు, వాల్మీకిపురం ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడారు. వీరి వద్ద నుంచి రూ.85వేలు విలువచేసే మూడు ద్విచక్రవాహనాలు, రూ.6వేలు నగదు, బంగారు బొట్టు బిళ్ల, రూ.300విలువ చేసే వెండి వస్తువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి ఇద్దరు నిందితులను డీఎస్పీ సమక్షంలో అరెస్టు చూపి రిమాండుకు తరలించారు. సీఐ, ఎస్సై, పోలీసులను డీఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో సీఐ సురేష్, ఎస్సై బింధుమాధవి, పోలీసులు తదితరులు

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

**వినూత్న రీతిలో కళాకారుల ప్రదర్శన**



బద్వేలు, డిసెంబరు 09 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగంలో భాగంగా కళాకారుల ద్వారా బద్వేలు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు హెచ్ఐవి/ఎయిడ్స్ పై వీధి నాటకం రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేలు మెడికల్ ఆఫీసర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఎయిడ్స్ నియంత్రణకు అందరూ పాటుపడాలని, నిశ్శబ్ధాన్ని వీడి హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి చర్చించుకోవాల్సిన అవసరం ఉందని పాటలు, నాటక నృత్యాల ద్వారా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిస్తున్నట్లు, ఇందులో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి తెలియజేస్తూ హెచ్ఐవి కేవలం నాలుగు రకాలుగా వస్తుందని, సురక్షితం కాని లైంగిక సంబంధం ద్వారా, కలుషిత సూదులు, సిరంజీల ద్వారా, కలుషిత రక్త మార్పిడి ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వచ్చే అవకాశం ఉందని, హెచ్ఐవి వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు హెచ్ఐవి సోకిన గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ కుమార్, సిబ్బంది పుల్లయ్య, మాబు చాన్, వన్నూరమ్మ, లింక్ వర్కర్స్ కవిత, కేర్ సపోర్ట్ సెంటర్ చంద్రమోహన్, ఐసీటీసి కౌన్సిలర్ శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణించే ఆటోలో వస్తువులు ఆదమరిస్తే అంతే సంగతులు

**- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు**



ఓబులవారిపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలో ప్రయాణించే ఆటోల్లో ఆదమరిచి ఎన్నో ఆలోచనలతో విలువైన వస్తువులు మరిస్తే అంతే సంగతులని వస్తువులు పోగొటు ్టకున్న వ్యక్తులు ఆరోపిస్తున్నారు. విలువైన బ్యాగులు, ప్యాకెట్ పర్సులు, బంగారు వస్తువులు ఆదమరిస్తే అంతే సంగతులని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత బతిమాలినా తమ బాధను విన్నవించినా ఆటో డ్రైవర్లు కొందరు వస్తువులు ఇవ్వ కుండా మాకు తెలియదంటూ ఎంతో మంది ఎక్కుతూ దిగుతూ ఉంటారని డొంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వస్తువుల విషయాన్ని పోలీసులకు తెలిపినా ఫలితం లేదంటున్నారు. గురువారం ఓ మహిళ ఆటోలో ఎక్కి శాంతినగర్ వద్దకు వెళ్లి వారి ఇంటికి వెళ్లే దారిలో చూసుకోగా బంగారు బ్రాస్‌లైట్ ఆటోలో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ పుటేజీ ద్వారా ఆటోను గుర్తించి విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. మరో పక్క ఆటోలో ఎక్కిన వ్యక్తులు వారి వారి వస్తువుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## అంబేద్కర్ విగ్రహాలను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవు**

ఓబులవారిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట ఉన్న భారత నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడంతో దళిత నాయకులు పెద్దఎత్తు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్ర నాయకులు జయరాజ్, అంబేద్కర్ సేవా సమితి నాయకులు మల్లికార్జున, అన్నమయ్య జిల్లా ఉమ్మడి జిల్లాల సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్యలు ఖండించారు. అన్ని విధాలా ప్రపంచ దేశాలు ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచ జ్ఞాని అని ఆయన సేవలను కొనియాడుతుంటే కొందరు మూర్ఖత్వంతో మానవత్వాన్ని మరిచి అంబేద్కర్ విగ్రహాలపై దాడులు చేయడం, తొలగించడం నీచ సంస్కృతి అని వారు విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాల జోలికి వస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జోరు వానలో నిరసనలు



ఓబులవారిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీఎండీసీ కార్మికులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గొడుగులతో జోరు వర్షంలో నిరసనలు తెలిపారు. ఏపీఎండీసీ కార్మికులు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తుంటే యాజమాన్యం మాటలు చెబుతున్నారే తప్ప ఆర్డర్లు ఇవ్వలేదని మాకోర్కెలు, డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రేకులకుంట వెంకటేష్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బంగారు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

### గ్రామోత్సవం వెంబడి అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**బద్వేలు అర్బన్, డిసెంబరు 09 ప్రభాతవార్త :**

పట్టణంలోని తెలుగు గంగ కాలనీ సమీపంలో గల దత్త సాయి బాబా ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ లక్ష్మీదేవి సమేత అనంత పద్మనాభ స్వామి, శ్రీ పార్వతీదేవి సమేత ఓంకారేశ్వర స్వాములతో సపరివారముగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం వెంబడి జిల్లా స్థాయిలో మరెక్కడా లేని విధంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచాయి. అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వెంబడి పట్టణ, పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలతో గ్రామోత్సవం మార్మోగింది. అయ్యప్ప స్వామికి అడుగడుగునా భక్తాదులు నీళ్ళ బిందెతో వారు పోసి స్వామివారికి ఘన స్వాగతం పలుకుతూ కాయా కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామోత్సవంలో ఒక్కసారిగా వర్షం రావడంతో వెంటనే ఆలయ వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఆర్ అండ్ బి సిఈ భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే రెయిన్ పట్టలతో గ్రామోత్సవ కార్యక్రమంలో ఎక్కడ ఎటువంటి ఆటంకం కలగకుండా జోరు వర్షంలో అయ్యప్ప భక్తులు ప్రత్యేక భజనలతో అంగరంగ వైభవంగా



మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులలో గ్రామోత్సవ కార్యక్రమం చేపట్టారు. భక్తాదులందరికీ వివిధ రకాల ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. అలాగే స్వామివారి గ్రామోత్సవం వెంబడి నరసారావుపేట మల్లిఖార్జునరావు బృంధంచే అద్భుతమైన అయ్యప్ప భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం పట్ల పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, గంగసాని వేణుగోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డితో పాటు అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - వైసీపీ యువనేత ఆదిత్యా రెడ్డి

**బద్వేలు అర్బన్, డిసెంబరు 09 ప్రభాతవార్త :**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి తెలిపారు. వార్త విలేకరితో వారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా మూడు రోజుల పాటు రాయలసీమ జిల్లాలలతో పాటు పలు చోట్ల ఎడతెరిపి లేని వర్షాలు పడే అవకాశాలున్నాయని, వర్షాలు పడే సమయంలో వంకలు, పరివాహక ప్రాంతాలు, అన్ని లోతట్లు ప్రాంతాల వద్దకు ప్రజలు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే బద్వేలు రెవిన్యూ డివిజన్ కంట్రోల్ రూమ్ 9182160052 నెంబరును సంప్రదించాలన్నారు. తుఫాను బలపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తుగానే తెలియజేస్తుందని, కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ వర్షాలు తగ్గేంత వరకూ జాగ్రత్తలు పాటించాలని వారు తెలియజేశారు. బద్వేలు నియోజకవర్గంలో భారీ వర్షాలతో ఎక్కడైనా ఏవైనా సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులకు గానీ, అధికారులకు గానీ సమాచారం అందించాలని వారు తెలిపారు.

## చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



కడప నగరంలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లతో సర్వశిక్ష పీవో అంబవరం ప్రభాకర్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదివే చాలా మంది విద్యార్థులు తల్లిదండ్రులు లేని మరియు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు అటువంటి పేద వారికి చెందిన విద్యార్థులకు ముఖ్యంగా చదువుతో పాటు ఆరోగ్యంపైన శ్రద్ధ పెట్టాలని రానున్న పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యత ఉండాలని తెలిపారు. అదే విధంగా మనబడి నాడు–నేడు ద్వారా సరిపడా అదనపు తరగతి గదులు నిర్మాణాలు జరుగుతున్నాయని అవన్నీ కూడా నాణ్యమైన పనులు సకాలంలో జరిగే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన మాధురి మాట్లాడుతూ ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ఫేసియల్ అటెండెన్స్ సక్రమంగా అమలు అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో గెస్ట్ లెక్చర్

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్ మెకానికల్ ఇంజినీర్ సీనియర్ మేనేజర్ (ఈ5 గ్రేడ్) మెకానిక్, ఆగ్జలరీస్, ఇంజినీరింగ్, బీల్ హైదరాబాదు, బడారి నారాయణచేబోవర్ వ్యూ ఆఫ్ థర్మల్ పవర్ ప్లాంట్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పారండురంగన్ రవి తెలిపారు. గెస్ట్ లెక్చర్‌లో భాగంగా నారాయణ విద్యార్థులకు పవర్‌ప్లాంట్ ఇండస్ట్రీ, థీరియాటికల్ నాలెడ్జ్, ప్రాక్టికల్ నాలెడ్జ్ డిఫెరెన్స్ గురించి తెలిపారు. మెకానికల్ హెచ్ఓడీ డా.నారాయణరెడ్డి మాట్లాడుతూ మెకానికల్ ఇంజినీరింగ్ కెరియర్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకోవడం, క్యాంపిటేటీవ్‌కు ఉపయోగించుకోవడం తదితర విషయాలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వం రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ గెస్ట్ లెక్చర్‌లను బాగా అవగాహన చేసుకొని ఉత్తమ భవిష్యత్తును ఏర్పరచుకోవాలని కోరారు.

## తుఫాన్ వర్షాలతో వరి రైతుల్లో ఆందోళన

**దువ్వూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



బంగాళాఖాతంలో ఏర్పడిన మాండాస్ తుఫాన్ వల్ల మండల పరిధిలో శుక్ర వారం సాయంత్రం నఉంచి వర్షాలు పడుతున్నందున వరి రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మండల పరిధిలోని కేసీ కెనాల్ ఆయకట్టు కింద ప్రస్తుతం వరి పైరు పొట్ట దశలోనూ, కోత దశలోనూ ఉంది. ఈ సమయంలో వర్షాలు రావడంతో వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొన్ని చోట్ల గొట్టపు బావుల కింద వరి పూర్తిగా కోత దశకు వచ్చింది. రైతులు కొందరు నూర్పిడి పనులు పూర్తి చేశారు. మరికొందరు 2, 3 రోజుల్లో కోత కోయాల్సి ఉంది. పొట్ట దశలో ఉన్న రైతులకు భారీగా దెబ్బతింటాయని భావిస్తున్నారు. అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందని దీనివల్ల వరి దిగుబడులపై పూర్తిగా ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. ఏది ఏమైనా తుఫాన్ వల్ల వరి రైతుల్లో గుబులు ఏర్పడింది. అలాగే మొక్కజొన్న, జొన్న, మినుము పంటపై కూడా ఈ వర్షాలు వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం నుంచి వర్షం ఎక్కువ కావడంతో తహసీల్దారు రమాకుమారి 24 గంటలు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఉండే విధంగా రెవెన్యూ, గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. 3 రోజుల పాటు రెవెన్యూ కార్యాలయంలో 24 గంటలు అధికారులు ఉండేలా ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు గ్రామాల నుంచి సమాచారం తెప్పించుకోవాలని ప్రతి 2 గంటలకొక సారి వర్షపాత నమోదు చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు వివరించారు. వరి కోతలు 2 రోజులు వాయిదా వేయాలని, ఎవరైనా పైర్లకు నీరు వేసుకోవాలంటే తుఫాను తగ్గిన తరువాత నీరు వేసుకోవాలన్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం మాండోస్ తుఫాను వల్ల మండల రైతులకు ఇబ్బందిగా ఉందని చెప్పవచ్చు. వరి పైరు ఈ వర్షంతో కిందపడే అవకాశం ఉన్నట్లు రైతులు భావిస్తున్నారు.

## మానవ హక్కులపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం-

### కళాశాల ప్రధానాచార్యులు సీవీ రాజగోపాల్‌రెడ్డి

**కమలాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**




కమలాపురం పట్టణం స్థానిక సీఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు సీవీ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి డిసెంబరు 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు తెలిపారు. అంతేకాక మనిషి మనిషిగా బతకడానికి గౌరవ ప్రదంగా జీవించడానికి అవసరమైన హక్కులుఏవైతే ఉన్నాయో వాటిని మానవ హక్కులు అంటారని తెలిపారుదీ ఏడాది మానవ హక్కుల దినోత్సవం యొక్క నినాదం గౌరవం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మరియు అందరికీ న్యాయం, ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని తెలిపారు. పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు రణతేజరెడ్డి ప్రసంగిస్తూ భారత రాజ్యాంగంలో ప్రస్తావించిన ప్రాథమిక హక్కులు అన్నీ కూడా మానవ హక్కుల కింద పరిగణిస్తారని విద్యార్థుల దృష్టికి తెచ్చారు. మానవ హక్కులకు విఘాతం ఏర్పడితే హైకోర్టు, సుప్రీం కోర్టుల నుంచి న్యాయం పొందవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు. హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియోరరి, కోవారంటో వంటి రిట్స్‌ని ప్రాథమిక హక్కుల విషయంలో హైకోర్టులో జారీ చేస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.వినోద్‌కుమార్, డా.లక్ష్మయ్య, డా.పవన్ కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతరిక్షలో పరిశోదనలు విస్తృత పరచాలి

### ఎన్‌పిఆర్ఎల్ సైంటిస్టు డాక్టర్ వెంకటరత్నం




మిట్స్‌ల జరిగిని అంతర్జాతీయ వర్క్‌షాపులో ప్రసంగిస్తున్న సైంటిస్టు ఎం.వెంకటరత్నం, వర్కషాపులో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

**కురబలకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

అంతరిక్షంలోని ప్రోపల్సన్, సపోర్టు ఇన్‌ఫ్రాస్ట్రక్షర్లపై పరిశోదనలు జరగాలని జాతీయ వాతావరణ పరిశోదన ప్రయోగశాల సైంటిస్టు(న్యూఢిల్లీ)డాక్టర్ ఎం.వెంకటరత్నం తెలిపారు. మిట్స్ కళాశాలలో మూడవ రోజు అడ్వాన్స్‌డు ఇన్ స్పేస్ అండ్ రాడర్ టెక్నాలజీస్‌పై శుక్రవారం జరిగిన అంతర్జాతీయ వర్క్‌షాపులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పేస్ టెక్నాలజీలో జరిగే మార్పులను వాడే టెక్నాలజీపై అధ్యాపకులు విద్యార్థులకు విరవించారు. అంతరిక్ష సాంకేతికతలో అంతరిక్ష నౌకలు, ఉపగ్రహాలు, అంతరిక్ష కేంద్రాలు, కక్ష ప్రయోగాలు వంటి అంతరిక్ష వాహనాలు ఉన్నాయన్నారు. డీప్‌స్పేస్‌కమ్యూనికేషన్, అంతరిక్షంలో లోప్పన్ సపోర్టు ఇన్‌ప్రాక్టచ్చర్స్ పరికరాలు, ఇతర సాంకేతికతలు ఉన్నాయని వాటిపై పరిశోధనలు విస్రృతం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. వాతావరణ సూచన, రిమోర్టు సెన్సిన్స్, ఉపగ్రహ టెలివిజన్, సుదూరు సమాచార వ్యవస్థల వంటి భూసంబంధమైన ఉపయోగపడే అనేక పరిశోదనలు జరుగుతున్నాయని తెలిపారు. శాస్త్రాలలో ఖగోళ,భూశాస్త్రాలలోఅంతరిక్ష సాంకేతిక నుండి ప్రయోజనం కలుగుతున్నాయని తెలిపారు. ఈవర్క్‌షాపుల్లో అంతర్జాతీయ, దేశీయ శాస్త్రవేత్తలు జి.విశ్వనాథన్, జె.వివేకానందన్, ఆస్ట్రేలియాకు చెందిన ఇయాన్‌రాడ్, యుఎస్‌ఏకు చెందిన బౌడన్ తిరుపతి రాడార్ సెంటర్‌కు చెందిన విజయభాస్కర్‌రావు, ఎన్‌ఏఆర్‌కు చెందిన వెంకటరత్నం, దుర్గారావు, రవికిరణ్, డాక్టర్ వరప్రసాద్‌లు పాల్గొని ప్రసంగించారు. అధ్యాపకులు విద్యార్థులకు పలుసూచనలు ఇచ్చారు. ఈ వర్క్‌షాపుల్లో కళాశాల ఛీప్ సైంటిపిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, కోఆర్డినేటర్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోకి నో ఎంట్రీ

### - వివరణ కోరడానికి వెళ్లిన విలేకరులకు అనుమతి లేదన్న సిబ్బంది

### - ఎంఈవో చెప్పినా పట్టించుకోని ప్రిన్సిపల్

**కమలాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



కమలాపురం పట్టణంలో ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలోనికి వెళ్లి విలేకరులు ప్రిన్సిపల్‌ను కలిసి వివరణ కోరేందుకు అనుమతి ఇవ్వని సిబ్బంది వివరాల్లోకి వెళ్తే కమలాపురం బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలు 8 మంది జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన వారి ప్రతిభను బయటి ప్రపంచానికి తెలియపరచాల్సిన ప్రిన్సిపల్ ఆ విషయాన్ని గోప్యంగా ఉంచడం ఏమిటని విషయం కనుక్కొనేందుకు వెళ్లిన అన్ని పత్రికా, మీడియా, ఎలక్ట్రానిక్ ప్రతినిధులను లోనికి అనుమతించకపోవడం గమనార్హం. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం విద్యార్థినిల తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు దేహదారుడ్యానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని ఎందరో మేధావులు, ప్రముఖులు చెబుతున్నారు. కానీ కమలాపురం పట్టణంలోని గురుకుల బాలికల కళాశాల, పాఠశాలలో ఇందుకు విరుద్ధంగా విద్యార్థినిలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక క్రీడల్లో బంగారు పతకాలు సాధిస్తున్నా వారికి గుర్తింపు ఎక్కడా కనిపించడం లేదు. అధ్యాపకుల ఈర్ష్యాద్వేషాలు విద్యార్థినిల ప్రోత్సాహానికి అడ్డగోడగా నిలిచాయని విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రిన్సిపల్ పర్యవేక్షణ కరవై తమ పిల్లల ప్రోత్సాహానికి ఇబ్బందులు ఉన్నాయంటూ తల్లిదండ్రులు ఆరోపణలు, క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ బయట వ్యక్తులు, నాయకులు సన్మానాలు చేసి ప్రోత్సాహకాలు అందిస్తున్నా ప్రిన్సిపల్, అధ్యాపకురాళ్లలో చలనం రావడం లేదు. అధ్యాపకురాళ్లు సమస్యలతో విద్యార్థినిలను ప్రోత్సహించి వారి ప్రతిబను సానపెడితే మరింత మంది క్రీడాకారులను రాష్ట్రానికి, దేశానికి అందించవచ్చు.

## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీచైతన్య విద్యార్థుల ఎంపిక

**వేంపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త :**




రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టార్గెట్‌బాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గండిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి టార్గెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో అండర్17 బాలుర విభాగంలో మోహన్‌రెడ్డి, ప్రశాంత్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జిల్లాలోని అనేక పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా వేంపల్లె శ్రీచైతన్య విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పీలేరు, డిసెంబరు 9 ప్రభాతవార్తః**



మండూస్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు రవి అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ 10, 11 వ తేదీల్లో తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మండల స్థాయి అధికారులు వారికి కేటాయించిన విధుల్లో 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. మండలంలో ఎక్కడైనా చెరువులు, రోడ్లు, కుంటలు, విద్యుత్ స్తంభాలు దెబ్బతింటే వెంటనే తహశీల్దారు కార్యాలయంలోని కంట్రోల్ రూము నెంబరు 9885246681, తహశీల్దారు నెంబరు 9491077065, ఎంపీడీఓ నెంబరు 9491071375 నెంబరులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

## వేమలూరు వంతెనను పరిశీలించిన తహసీల్దారు

**అట్లూరు, డిసెంబరు 09 ప్రభాతవార్త :**



వేమలూరు వంతెనను పరిశీలిస్తున్న తహసీల్దారు

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో శనివారం, ఆదివారం భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇప్పటికే వేమలూరు బ్రిడ్జి పైన సోమశిల బ్యాక్ వాటర్ అడుగు ఎత్తు వరకు చేరడంతో తుఫాన్ ప్రభావం వలన బ్రిడ్జి పై ఎక్కువగా నీరు నిలిచే అవకాశం ఉన్నందున తహసీల్దారు శ్రీవాణి, రెవిన్యూ సిబ్బంది ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలని, అలాగే ముంపు గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలని వారు సూచించారు. పారే నదులు, వంకలను దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో సుజాతమ్మతో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ 04 రామాపురం చిత్రం విడుదల సందర్భంగా సంబరాలు

**కడప వైద్య విభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



ఆర్ఆర్ క్రియేటీవ్ క్రియేషన్స్ బ్యానర్‌లో ఎస్‌వీ శివారెడ్డి సమర్పణలో కడప జిల్లా వారు తీసి నిర్మించిన చిత్రం ఏపీ 04 రామాపురం అనే చిత్రం శుక్రవారం అప్సరా థియేటర్‌లో విడుదల సందర్భంగా హీరో రామ్, జక్కల డైరెక్టర్ వేమారెడ్డి యూనిట్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినిమా కథా నాయకుడు రామ్ జక్కల మాట్లాడుతూ ఈ సినిమా మన కడప వారు సినిమా తీశారని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఏపీ 04 రామాపురం చిత్రం చూసిన అందరూ చాలా బాగుందన్నారు. వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు హేమారెడ్డి మాట్లాడుతూ ఈ సినిమాను చాలా కష్టపడి ఇష్టంతో చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృంద సభ్యులు ప్రెసెంటర్ శివారెడ్డి, నిర్మాత రామ్‌రెడ్డి ఆందురి, సహ నిర్మాత ఎల్లారెడ్డి, ఆకర్షణ, సంగీతం సాకేత్ వేగి, అబు, సినిమాటోగ్రాఫర్ కె.చంద్ర, వినయ్‌కుమార్, జంబారపు ప్రమోషన్ హెడ్ శ్యాం, శ్రీ ప్రొడక్షన్ మేనేజర్ శివకుమార్, హనుమంత్, డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ అశోక్ దందు, రంజిత్ డియ్యాల, అశోక్, చిన్న చెంచుగాళ, ఫైట్ మాస్టర్ జింకరాజ, నటీ నటులు శివ కుంభ, కార్తీక్ నూనె, భువన, వెంకీ, బీఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో వ్యవసాయానికి పెద్దపీట

### మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో పంజం సుకుమార్‌రెడ్డి

**చిట్వేలి, డిసెంబరు 9 ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వం వ్యవసాయానికి, రైతన్నకు పెద్దపీట వేసిందని జిల్లా వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం మండల వ్యవసాయ కమిటీ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన మండల ఎఓ శ్రీకర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ సభా ప్రాంగణంలో నిర్వహించిన మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాను పాల్గొన్నారు. తాను మాట్లాడుతూ పంట సాగుకు రైతు భరోసా రైతుకు వెన్నుముక అని అన్నారు. ప్రతి రైతు పంట సాగు, ఎరువులు, పురుగు మందులు తదితర అన్నింటిలోనూ ఆర్‌బికె పరిధిలోని వ్యవసాయ అధికారిని సంప్రదించి అనవసరపు ఖర్చులను తగ్గించుకోవాలన్నారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు వాణిజ్య పంటలైన బొప్పాయి, అరటి పంటల మొలకల ఎంపికలో గుర్తింపు పొందిన నర్సరీల నుంచి కొనుగోలు చేయడం వాటికి బిల్లులు పొందడం తప్పనిసరిగా పాటించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ఈ కెవైసి పూర్తయిన 2423 మంది రైతులకు సంబంధిత పత్రాలను పంపిణీ చేశామని అనర్హత గల రైతులందరికి రైతు భరోసా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, ఎంపిడిఓ పద్మభూషణ్‌రెడ్డి, వ్యవసాయ సంయుక్త సంచాలకులు కవిత, హార్టికల్చర్ అధికారిణి ఆసియా, పశువైద్య అధికారిని భువనేశ్వరి, ఉపాది ఎపిఓ చంద్రకళ, విద్యుత్ అధికారి చలపతి, గ్రామ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సలహాకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 70 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు

**దువ్వూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



స్థానిక పీహెచ్‌సీ నందు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కింద శుక్రవారం 70 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు వైద్యాధికారి డా.సమీరా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి గర్భవతి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని దగ్గు రాకుండా టీకాలు వేసుకోవాలని, అలాగే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కన్ను అయ్యి పథకాలు పొందాలన్నారు. గర్భవతులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోరాదన్నారు. సీహెచ్‌వో విజయకుమారి, పార్వతి, మేరీ సువర్ణ విస్తరణాధికారులు మురళీధర్, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దదర్గా ఉరుసులో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి



**కడప వైద్య విభాగం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

ఆస్థానే ఏ మగ్దుం ఇల్లాహీ (పెద్ద దర్గా ఉరుసు) ఉత్సవంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) పాల్గొన్నారు. అనంతరం దర్గా మజార్ల వద్ద ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిలానీ బాషా, షేక్ రాయల్ కరీముల్లా, డా.రబ్బానీ, మాసాపేట శివకుమార్, జియావుద్దీన్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వం పథకం గర్భిణీలకు సురక్షితం

**గాలివీడు.డిసెంబర్ 09 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ పథకం గర్భిణీలకు ఎంతో సురక్షితమని గాలివీడు మండల వైద్యాధికారులు డా.మహమ్మద్ రఫిక్, డా.రాధామాధవిలు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులుకు వైద్య పరీక్షలు నిర్వహించి పలువురు గర్భిణీలకు స్కానింగ్‌కు రెఫర్ చేశామన్నారు. గర్భిణీలు రక్తహీనత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకుంటే తల్లిబిడ్డ సుఖంగా ఉంటారని తెలిపారు. పుట్టిన బిడ్డకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు వ్యాధి నిరోదక టీకాలు వేయించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనితో దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. అనంతరం పౌష్టికాహారం, సురక్షిత మాతృత్వం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో సిహెచ్‌వో సుబ్బలక్ష్మీదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు కె.మహేశ్వర్‌రెడ్డి, రామతులసి, ఎంఎల్‌హెచ్‌పిలు కవిత, షాహీన, యాశీదా, ఏఎన్ఎంలు జ్యోతి, సుశీల, ఎల్‌టి బాలయ్య, ఆశాకార్యకర్తలు పుష్పలత, రామసుబ్బమ్మ, లక్ష్మీదేవి, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం

**కడప, డిసెంబర్ 09 ప్రభాతవార్త**



చెన్నూరు గ్రామంలోని వనం వీధిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వ కార్యదర్శి జి. మల్లికార్జున రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, మైనార్టీ నాయకుడు షబ్బీర్ హుస్సేన్, ఖాజా హుస్సేన్, గౌస్ పీర్, సద్దాం హుస్సేన్, నాయబ్ మంజూరు, అహ్మద్ కల్లూరు ఓబుల్ రెడ్డి, జి. జగదీశ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆర్.సుధాకర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి కృష్ణయ్య, చెన్నూరు రాంప్రసాద్, చిన్నయ్య, ఎద్దుల వెంకటేష్, ఖాసింపిరా, లడ్డు బాబు, సుదర్శన్ రెడ్డి, శ్రీపురం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని పదవ వార్డులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ శుక్రవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నిత్యవసర సరుకుల అధిక ధరలతో అధిక పన్నులతో ఆర్టీసీ చార్జీల పెంపుదలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక తీరును ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఒకే ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అభ్యర్థించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వ ఆస్తులను కూల్చడంతోనే మొదలైందని వివరించారు ఈ ప్రభుత్వానికి ఓటేసినందుకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అని వార్డు ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఎమ్మనూరు ఆంజనేయులు పల్లా సాయిరాం మండల ఉపాధ్యక్షులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న భూ హక్కు రైతుల చేతికి పాశుపతాస్త్రం

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

**తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న భూ హక్కు పత్రం రైతుల చేతికి ఓ పాశుపతాస్త్రం అందించినట్లే అని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఆరు మండలాల 600 మంది రైతులకు భూ హక్కు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వం నాడు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు 98% నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేడు ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పేదలకు అందుతున్నట్లు చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా భూ సమస్యల పరిష్కారానికి భూముల రీ సర్వే చేపట్టి సీఎం చరిత్రలో మిగిలారన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధిలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారం మరువలేనిదన్నారు.అనంతరం ఆరు మండలాలకు చెందిన సుమారు 600 మందికి పైగా జగనన్న భూ హక్కు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే, ఆర్డీవో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కళావతి, భీమేశ్వరరావు, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మల్లయ్య కొండ ఛైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, రజని సురేంద్ర, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆరు మండలాల రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 11.30 గంటలకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఆల్ అఫ్ యూ దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సేవా సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ నజీర్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ ఆల్ అఫ్ యూ దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సేవా సొసైటీ, రాష్ట్ర కన్వీనర్ దొడియం అప్జల్, గౌరవ అధ్యక్షులు చలపతిరావు, సొసైటీ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. చలి కాలంలో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ కోసం తహసీల్దారు ప్రత్యేకంగా రూ.5వేలు సహాయం ప్రకటించడం జరిగింది. డా.వరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచిత వైద్యం అందిస్తానని తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ అధికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ 25 మందికి బస్సు పాసులు ఇప్పించారు. అతిథులతో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు మరియు వయోవీద్ధుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అప్జల్, గౌరవ అధ్యక్షులు చలపతిరావు, జన సేవా సమితి కార్యదర్శి సూర్యరాజు యాదవ్, సంజీవ్‌కుమార్, హైదరాబాదు నాగరాజు, వ్యాపారవేత్త ఖాదర్‌వల్లి, దివ్యాంగులు పాల్గొన్నారు.